ఆర్‌వో ప్లాంట్ ప్రారంభం

ఆర్వోప్లాంట్‌ను ప్రారంభిస్తున్న జడ్పీచైర్మన్ విఠల్‌రావు

ఖలీల్‌వాడి, డిసెంబర్ 30 : నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో బీఎన్‌రావు ఫౌండేషన్ వారు ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించగా.. జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు శనివారం ప్రారంభించి మాట్లాడారు. బీఎన్‌రావు ఫౌండేషన్ అనేక స్వచ్ఛంద, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో రావు, రాంకుమార్, తోట రాజశేఖర్, లెక్చరర్లు వంశీకృష్ణ, బాలనర్సింహులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఖలీల్‌వాడీ, డిసెంబర్ 30 : తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ సమావేశాన్ని ఐఎంఏ హాలులో శనివారం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా వైద్యులు నీలి రాంచందర్, ఆజ్జ శ్రీనివాస్, శ్రీశైలం, మన్మోహన్ కళ్యాణ్ వ్యవహరించారు. అధ్యక్షుడిగా సందాశివప్రసాద్, ఉపాధ్యక్షులుగా వి.శ్రీనివాస్, విక్రమ్ రెడ్డి, కప్పల రాజేశ్, రాజేందర్, దీపక్ రాథోడ్, వేణుగోపాల్, కోశాధికారులుగా భూమారెడ్డి, జలగం తిరుపతిరావు, సభ్యులుగా డాక్టర్ సూర్యారావు, బొద్దుల రాజేంద్రప్రసాద్, నిరూప్ రెడ్డి, కార్తీక్, కళ్యాణ్ బల్వీర్‌సింగ్, మేఘరాజ్, రవికుమార్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో దామోదర్‌రావు, జీవన్‌రావు, వినోద్‌కుమార్‌గుప్తా, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ వైద్యులు, మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన వైద్యులు కిరణ్, బి.శ్రీనివాస్, వై.శ్రీనివాస్, ఇమ్రాన్, విష్ణు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఖలీల్‌వాడి, డిసెంబర్ 30 : జిల్లాకేంద్రంలోని స్నేహ సొసైటీలో రాజరాజేశ్వరి మహిళా సంఘం వార్షిక జనరల్ బాడీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ సుదర్శనం హాజరై మాట్లాడారు. మహిళా సెక్స్‌వర్కర్లు వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉంటే సంపద ఉన్నట్లేనని అన్నారు. కార్యక్రమంలో 400 మంది సెక్స్‌వర్కర్లు, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, కోశాధికారి, సభ్యులు డీపీఎం సుధాకర్, వీరేశం, అహ్మద్, నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్ర ఈసీ సభ్యుడిగా లక్ష్మీనర్సయ్యగౌడ్

రెంజల్, డిసెంబర్ 30: జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఈసీ సభ్యుడిగా మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన ఏ.లక్ష్మీనర్సయ్యగౌడ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు బద్దిపడిగ శ్రీనివాస్‌రెడ్డి శనివారం నియామక పత్రాన్ని లక్ష్మీనర్సయ్య గౌడ్‌కు అందజేశారు.

ఊరూరా 'ప్రజాపాలన' సభలు

చంద్రశేఖర్‌కాలనీలో దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ధర్పల్లిలో జిరాక్స్ సెంటర్ వద్ద ప్రజల సందడి

- మూడోరోజు కొనసాగిన కార్యక్రమం
- దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, సిబ్బంది
- పలు గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన జిల్లాస్థాయి అధికారులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, డిసెంబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రజలకు చేరువ చేసేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన సభలు జిల్లావ్యాప్తంగా మూడో రోజైన శనివారం కొనసాగాయి. గ్రామాలు, వార్డుల్లో చేపట్టిన ఈ కార్యక్రమాలకు పెద్దసంఖ్యలో తరలివచ్చిన ప్రజలు.. దరఖాస్తు ఫారాలను నింపి అధికారులు, సిబ్బందికి అందజేశారు. పలు గ్రామాల్లో జిల్లా స్థాయి అధికారులు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

జిరాక్స్ సెంటర్ల వద్ద ప్రజల సందడి

ధర్పల్లి, డిసెంబర్ 30 : ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించి అధికారులు ఇప్పటివరకు ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకపోవడంతో ఆగమాగం అవుతున్నారు. ప్రజలు జిరాక్స్ సెంటర్ల చుట్టూ పరుగులు పెడుతున్నారు. కుటుంబ సభ్యులందరికీ కలిపి దరఖాస్తు ఫారం నింపే విధానం, జతచేయాల్సిన జిరాక్స్ ప్రతులపై సరైన అవగాహన లేకపోవడంతో ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. కుటుంబంలో వృద్ధులకు పెన్షన్ వస్తుండగా.. మిగతా సభ్యులకు బీడీ కార్మిక, జీవన భృతి కోసం, ఇతర పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే విధానంపై క్లారిటీ లేకపోవడంతో కుటుంబీకులకు సంబంధించిన ఆధార్‌కార్డులు, ఇతర పత్రాలను జిరాక్స్ తీయించేందుకు, ఫారాలు నింపించేందుకు పోటీ పడుతున్నారు. ఇదిలా ఉండగా.. పెన్షన్ పొందుతున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని అధికారులు సూచిస్తున్నారు.

'ప్రజాపాలన' వద్ద అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలి : కలెక్టర్

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 30 : ప్రజాపాలన సభలకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. నగరంలోని చంద్రశేఖర్ కాలనీలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. తాగునీరు, నీడను అందించేలా షామియానాలు, కుర్చీలు తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రజలకు సరిపడా దరఖాస్తు ఫారాలను అందజేస్తామని, జిరాక్స్ సెంటర్లు, మీసేవ కేంద్రాల్లో కొనుగోలు చేయవద్దని స్పష్టం చేశారు. ఒక కుటుంబానికి ఒకే దరఖాస్తు అందిస్తే సరిపోతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

మాక్లూర్ మండలంలోని మదన్‌పల్లిలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

నవీపేటలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్న డీపీవో జయసుధ

మోర్తాడ్ ప్రజాపాలన సదస్సులో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి

సమావేశంలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ ప్రతిమారాజ్

ప్రభుత్వ దవాఖానలో అరుదైన శస్త్రచికిత్సలు

- సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్

ఖలీల్‌వాడి, డిసెంబర్ 30 : నగరంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఉత్తమ సేవలు అందిచడంతోపాటు అరుదైన శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ అన్నారు. 2023లో దవాఖానలో చేపట్టిన ముఖ్య కార్యక్రమాలు, అరుదైన శస్త్రచికిత్సలపై శనివారం వైద్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. దవాఖానలో గత ప్రభుత్వం అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేసిందని, తద్వారా ఈ ఏడాది ఎన్నో అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించామని తెలిపారు. ఓపీ సంఖ్య 1500 నుంచి 2 వేలకు, ఇన్‌పేషెంట్ల సంఖ్య 200 నుంచి 400కు పెరిగిందని తెలిపారు. సైకియాట్రిక్ విభాగం ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ సెంటర్ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి 1912 మందికి కౌన్సెలింగ్, చికిత్స అందించామని వెల్లడించారు. వివిధ వార్డుల ద్వారా ఈ ఏడాది చేపట్టిన అరుదైన శస్త్రచికిత్సలను వివరించారు. ఈ ఏడాది 6600 కాన్పులు జరిగాగని, ఇందులో 3600 సాధారణ కాన్పులు ఉన్నాయని వివరించారు.

అభివృద్ధి పనులను ఆపొద్దు

- ఆపాలని సీఎం ఆదేశించడం విడ్డూరం
- ఆపకుండా కాంగ్రెస్ నాయకులు సీఎంను ఒప్పించాలి
- పనులు ఆపితే ఆపార్టీ నాయకులను ప్రజలే నిలదీయాలి
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వేల్పూర్, డిసెంబర్ 30: ఎన్నికలకు ముందు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం మంజూరు చేయించిన ప్రత్యేక నిధులు ఆపి, పనులను నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించడం హాస్యాస్పదమని డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ మెండోరా మండల అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్లు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సయమంలో అన్ని గ్రామాలు, సంఘాల అభివృద్ధి కోసం సీఎం ప్రత్యేక నిధుల నుంచి ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను, మంజూరైన అభివృద్ధి పనులను నిలిపివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదలచేసిన ప్రొసీడింగ్‌లు ఫేక్ అంటూ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. పనులు కొనసాగేలా కాంగ్రెస్ నాయకులు సీఎంను ఒప్పించాలని అన్నారు. పనులు ఆపితే ఆయా గ్రామాల్లో ఆపార్టీ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రొసీడింగ్స్‌ను ఆపితే కాంగ్రెస్ నాయకులు, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి గ్రామాల్లో తిరగలేరన్నారు. పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే పనులను పూర్తి చేయించాలని హితవు పలికారు. సమావేశంలో బీఆర్ఎస్ బాల్కొండ, భీమ్‌గల్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, ముప్కాల్ మండలాల అధ్యక్షులు ప్రవీణ్‌రెడ్డి, దొన్కంటి నర్సయ్య, రాజాపూర్ణానందం, దేవేందర్, యేలియా, భూమేశ్వర్, ఆర్టీఏ మెంబర్ రేగుల్ల రాములు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ధర్మారం(బీ) విద్యార్థినుల ఎంపిక

ఇందల్వాయి, డిసెంబర్ 30 : వరంగల్ జిల్లా తొర్రూర్‌లో ఈనెల16 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన 67వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ బేస్‌బాల్ అండర్-17 పోటీల్లో ధర్మారం(బీ) పాఠశాల విద్యార్థుల నక్షత్ర, శరణ్య ప్రతిభ కనబర్చినట్లు స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ నీరజారెడ్డి తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో జనవరి 3 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించే జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ సంగీత, వైస్ ప్రిన్సిపాల్ కిషన్, పీఈటీ జ్యోత్స్న, హౌస్ టీచర్లు శనివారం అభినందించారు.

జాతీయస్థాయి నెట్‌బాల్ టోర్నీకి సుద్దులం విద్యార్థిని

ఇందల్వాయి, డిసెంబర్ 30 : ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి అండర్-14 నెట్‌బాల్ టోర్నీకి జడ్పీహెచ్ఎస్ సుద్దులం పాఠశాల 7వ తరగతి విద్యార్థిని ఎం.భావన ఎంపికైనట్లు హెచ్ఎం గంగారాం తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. జనవరి 3 నుంచి 10వ తేదీ వరకు న్యూఢిల్లీలోని త్యాగరాజన్ స్టేడియంలో నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. భావనను సర్పంచ్ వెంకటేశ్, ఉపసర్పంచ్ రాంరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ భూమేశ్వర్, వీడీసీ సభ్యులు కృష్ణ, రవి, ఉపాధ్యాయులు కె.రాజేశ్వర్, ప్రదీప్, తిరుపతిరావు, సాయన్న, భారతి, శ్రీదేవి, సుమలత, పీఈటీ రమేశ్ శనివారం అభినందించారు.

ఆపరేషన్ స్మైల్ -10 పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు డీసీపీ జయరాం

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు డీసీపీ జయరాం

నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 30 : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్-10 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు డీసీపీ జయరామ్ సూచించారు. రాష్ట్ర ఉమెన్ సెఫ్టీ వింగ్ ఎస్పీ పీవీ పద్మజ సూచనల మేరకు జిల్లాకేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో ఆయన శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. 18 ఏండ్లలోపు తప్పిపోయిన, వదిలివేయబడిన, కార్మికులుగా ఉన్న బాలబాలికల సమాచారం సేకరించి, వారి తల్లిదండ్రులకు అప్పగించాలని సూచించారు. పిల్లలతో వెట్టిచాకిరి, భిక్షాటన చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డివిజన్ పరిధిలో ఒక ఎస్సై, నలుగురు సిబ్బందిని నియమించామని తెలిపారు. బాలల సమాచారం తెలిసిన వారు, 100, స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్-87126 59777, నిజామాబాద్ ఇంచార్జి ఎస్సై-87125-78195, ఆర్మూర్-94930-21372, బోధన్-81064-70149 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్టు

నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 30 : అక్రమంగా డబ్బులు సంపాదించి, జల్సాలు చేసేందుకు అలవాటు పడి బైక్ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను నగర సీఐ నరహరి.. త్రీ టౌన్ ఎస్సై ప్రవీణ్‌తో కలిసి వివరాలను వెల్లడించారు. చంద్రశేఖర్ కాలనీ చౌరస్తా వద్ద శనివారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టగా.. రెండు బైకులపై ముగ్గురు అనుమానాస్పదంగా కనిపించినట్లు తెలిపారు. వారు సిబ్బందిని చూసి వాహనాలను వదిలి పారిపోతుండగా పట్టుకొని, షేక్ మాజిద్, మహ్మద్ అమన్, షేక్ సాజిద్‌గా గుర్తించినట్లు తెలిపారు. వారు 9 వాహనాలను చోరీ చేసినట్లు అంగీకరించారని, జల్లాపల్లికి చెందిన షేక్ ఫైజల్ అనే వ్యక్తికి 4 వాహనాలు, ధర్మాబాద్, భైంసాకు చెందిన పలువురికి మరో 5 వాహనాలను విక్రయించినట్లు వెల్లడించారు. చోరీలకు పాల్పడిన ముగ్గురితోపాటు వాహనాలు కొనుగోలు చేసిన మరో వ్యక్తి నుంచి 8 బైకులు స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఈ ముఠాను పట్టుకున్న ఎస్సై ప్రవీణ్‌తోపాటు సిబ్బంది షౌకత్ అలీ, చాంద్, అఫ్సర్‌ను ఏసీపీ కిరణ్‌కుమార్ అభినందించారు.

ఆరోగ్య బీమాతో ఆర్థిక ధీమా

సమావేశంలో మాట్లాడుతున్న మెడిక్లెయిమ్ వైద్యురాలు క్రాంతిరేఖ

నిజామాబాద్ లీగల్, డిసెంబర్ 30 : ప్రతిఒక్కరూ ఆరోగ్య బీమా సౌకర్యం కలిగి ఉండాలని భారత ప్రభుత్వ బీమా సంస్థ, న్యూ ఇండియా బీమా కంపెనీ లిమిటెడ్ -హైదరాబాద్ ప్రధాన కార్యాలయ మెడిక్లెయిమ్ వైద్యురాలు క్రాంతిరేఖ అన్నారు. న్యూ ఇండియా బీమా కంపెనీ, మెడికవర్ దవాఖాన సౌజన్యంతో నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ బీమా సంస్థ అయిన న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా సౌకర్యం కల్పిస్తున్నదని తెలిపారు. మెడిక్లెయిమ్ అధికారి డాక్టర్ శ్యాంనాయక్, నిజామాబాద్ డివిజనల్ మేనేజర్ శ్యాం సుందరి బీమా ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో బీమా కంపెనీ అధికారులు జాదవ్ జ్ఞానేశ్వర్, రవి శాస్త్రి, బాలాజీ, అంజద్, మెప్మా అధికారి మాధురి, శోభారాణి, మెడికవర్ దవాఖాన వైద్యులు రచన, స్పందన పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల శోభాయాత్ర

జక్రాన్‌పల్లిలో అక్షింతల శోభాయాత్రలో పాల్గొన్న గ్రామస్తులు

నిజామాబాద్ కల్చరల్/ ధర్పల్లి/జక్రాన్‌పల్లి/ నిజామాబాద్ రూరల్, నగరంలోని సుభాష్‌నగర్ రామాలయంలో అక్షింతలకు పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి శ్రీనివాస్, ఆలయ చైర్మన్ సరళా మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. దేవీమాత మందిరం నుంచి గోల్‌హనుమాన్ ఆలయం వరకు నిర్వహించిన శోభాయాత్రలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, వీహెచ్‌పీ ప్రతినిధులు పాల్గొన్నారు. ధర్పల్లి మండలకేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలోని హనుమాన్ మందిరం నుంచి అక్షింతల శోభాయాత్రను బస్టాండ్ మీదుగా డప్పువాయిద్యల మధ్య నిర్వహించారు. భీమ్‌గల్ రోడ్డులోని రామాలయం వరకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో అక్షింతలకు ఊరేగింపు నిర్వహించారు. జై శ్రీరాం నినాదాలతో గ్రామం మార్మోగింది. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత పాల్గొన్నారు. నగర శివారులో సారంగాపూర్ గ్రామంలో అయోధ్య అక్షింతల శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నగేశ్, రాంసింగ్, గణేశ్, రవి, పోశెట్టి, అంజి, రమేశ్ పాల్గొన్నారు.

రామ రాజ్యం కోసం పాటుపడాలి

బోధన్ రూరల్/ముప్కాల్/నవీపేట/ఆర్మూర్‌టౌన్, డిసెంబర్ 30: రామ రాజ్యం స్థాపన కోసం ప్రతి భారతీయుడూ పాటుపడాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. బోధన్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో శ్రీ అయోధ్య రాముల అక్షింతల శోభాయాత్రను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డి మోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, శ్రీధర్, సర్పంచ్ గుండారం శంకర్ తదితరులు పాల్గొన్నారు. ముప్కాల్ మండల కేంద్రం, నవీపేట మండలంలోని హన్మాన్‌ఫారం, ఆర్మూర్ పట్టణంలో శ్రీరాముని అంక్షింతలు ఊరేగించారు. రామభక్తులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

బోధన్ రూరల్, డిసెంబర్ 30: జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు పాల్పడితే బాధ్యులపై చర్యలు తప్పవని, అక్రమార్కుల నుంచి డబ్బులు రికవరీ చేయాలని డీఆర్డీవో చందర్‌నాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక శనివారం నిర్వహించారు. మండలంలోని 38 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీలో భాగంగా 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు రూ.4 కోట్ల 80 లక్షల పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులపై సామాజిక తనిఖీ బృందాలు ఆడిట్ నిర్వహించినట్లు తెలిపారు. కొన్ని గ్రామాల్లో పనుల్లో అవకతవకలు తప్పిదాలు జరిగినట్లు పేర్కొన్నారు. వాటిని రికవరీ చేస్తామని అన్నారు. విజిలెన్స్ అధికారి నారాయణ, బోధన్ ఎంపీడీవో పర్భన్న, ఎంపీవో మధుకర్, ఏపీవో హేమలత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అలరించిన రేలారే రేలా గంగా

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రేలారే రేలా ఫేం సింగర్ గంగ

మాక్లూర్, డిసెంబర్30: మండలంలోని దాస్‌నగర్ విజయ్ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం విద్యార్థులు ఫ్రెషర్స్‌డేను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రేలారే రేలా ఫేం సింగర్ గంగా హాజరై తన పాటలతో విద్యార్థులను హోరెత్తించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, LAVANYA CHITTY, H.No.1-60/4, Govindpet, Armoor, (D) Nzb. Now changed my Surname/Name as PONUKANTI RANJANA, W/o.CHITTY NAVEEN NTZ-318869

OWN BUSINESS OFFER

★ 18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603. NT-2580-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇందల్వాయి పాఠశాలకు ఎగ్జామ్ సెంటర్ మంజూరు

ఇందల్వాయి, డిసెంబర్ 30 : మండల కేంద్రంలోని ఇందల్వాయి పాఠశాలకు పదోతరగతి సెంటర్ మంజూరైనట్లు సర్పంచ్ పాశం సత్తెవ్వా నర్సింహులు, ఎంపీటీసీ సుధాకర్, ఉపసర్పంచ్ రాజేందర్ తెలిపారు. ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డికి డీఈవోవో సెప్టెంబర్ 4న సెంటర్ మంజూరు కోసం వినతిపత్రం అందజేయగా.. కేంద్రాన్ని మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గ్రామసస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన డీఈవో, ఎంఈవోకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎంసీ చైర్మన్ నామాల గంగాధర్, వీడీసీ అధ్యక్షుడు కుమ్మరి మోహన్, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నాగబోయి గంగాధర్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 961 కేసుల పరిష్కారం

శక్కర్‌నగర్, డిసెంబర్ 30: బోధన్ న్యాయస్థానంలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా పలు కేసులను న్యాయమూర్తులను పరిష్కరించారు. మొత్తం 961 కేసులు పరిష్కారం అయ్యాయి.

చోరీ కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్టు

18 తులాల బంగారం, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం

మాట్లాడుతున్న ఆర్మూర్ ఏసీపీ జగదీశ్‌చందర్

మోర్తాడ్, డిసెంబర్ 30: జిల్లాలోని పలు మండలాల్లో రెక్కీలు నిర్వహించి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురునిందితులను మోర్తాడ్ పోలీసులు శనివారం అరెస్ట్ చేసి వారి నుంచి 18 తులాల బంగారు ఆభరణాలు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శనివారం మోర్తాడ్ పోలీస్‌స్టేషన్‌లో ఆర్మూర్ ఏసీపీ జగదీశ్‌చందర్, భీమ్‌గల్ సీఐ వెంకటేశ్వర్లు, మోర్తాడ్ ఎస్సై అనిల్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. తరుచూ దొంగతనాలకు పాల్పడుతున్న నాందేవ్(ఏ1), మాణిక్‌నారాయణ్ షిండే(ఏ2), శివానంద్ గంగాధర్(ఏ3) మహారాష్ట్రలోని ఉమ్రి తాలూకా, కార్ల గ్రామానికి చెందినవారు. వీరు ముగ్గురూ చిన్ననాటి స్నేహితులు. వీరు శనివారం మోర్తాడ్‌లోని రైల్వే స్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. తాము దొంగతనాలు చేశామని నిందితులు ఒప్పుకున్నారు. వీరి నుంచి 18 తులాల బంగారు ఆభరణాలు, రెండుసెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాందేవ్ వేల్పూర్‌లో ఏడు, మోర్తాడ్‌లో నాలుగు, భీమ్‌గల్, ఆర్మూర్, బాల్కొండ, జక్రాన్‌పల్లి మండలాల్లో మొత్తంగా 16 దొంగతనం కేసుల్లో గతంలో జైలుశిక్ష అనుభవించాడు. నవంబర్ 17న నాందేవ్ పచ్చలనడ్కుడలోని ఓ ఇంట్లో దొంగతనం చేశాడు. తన స్నేహితులు మాణిక్‌నారాయణ్‌షిండే, శివానంద్‌తో కలిసి దొంగతనాలు చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని భావించాడు. వీరు ముగ్గురు కలిసి మోర్తాడ్ మండలం ధర్మోరా గ్రామంలోని ఏలేటి శంకర్ ఇంట్లో బంగారు ఆభరణాలు, నగదు, డబ్బులు దొంగిలించారు. డబ్బులు సమానంగా పంచుకున్నారు. తిరిగి దొంగతనాలు చేసేందుకు మోర్తాడ్ రైల్వేస్టేషన్ పరిసరాల్లో అనుమానస్పదంగా తిరుగుతూ పట్టుబడ్డారు. నిందితులను పట్టుకున్న పోలీసు అధికారులు, సిబ్బందికి అడిషనల్ డీ